


మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
మంగళవారం | 28 | మార్చి | 2023 | పేజీలు : 7


## బంధాలు, అనుబంధాలను గుర్తు చేసిన సినిమా

# బలగం

### కమర్షియల్ చిత్రాల వైపు వెళ్లవద్దని మంత్రి కేటీఆర్ సూచన

### డెరెక్టర్ వేణుకి కేటీఆర్ సత్కారం

రాజన్న సిరిసిల్ల,మార్చి27( మనం న్యూస్): తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను అద్దం పట్టినట్లు చూపించిన బలగం సినిమా డైరెక్టర్ వేణు యెల్దండి ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ అభినందించారు. బలగం సినిమా తాను చూసినట్లు ప్రకటించారు. వేణుని పిలిపించుకొని మరి సిరిసిల్ల కలెక్టరేట్ సముదాయంలో మంత్రి కేటీఆర్ సత్కరించారు. బలగం లాంటి సినిమాలు తక్కువ బడ్జెట్ తో సమాజానికి దోహదపడేలా సినిమాలు తీయాలని ఇప్పుడే కమర్షియల్ చిత్రాల వైపు వెళ్ళొద్దని మంత్రి కేటీఆర్ వేణుకు సూచించారు. మంచి సినిమాలను ప్రజలు ఎప్పుడు ఆశీర్వదిస్తారని దీనికి ఉదాహరణ బలగం సినిమాని పేర్కొన్నారు. తాను గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు హాజరైన సినిమా ఇంత స్థాయిలో విజయవంతం కావడం సంతోషంగా ఉందన్నారు. సిరిసిల్లకు చెందిన వేణు సిరిసిల్ల ఖ్యాతిని బలగం సినిమాతో పెంచాలని ప్రశంసించారు. మంచి సినిమాలకు తన సపోర్ట్ ఎప్పుడూ ఉంటుందని, వేణు భవిష్యత్తులో మంచి స్థాయికి వెళ్లాలని కేటీఆర్ కోరారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ తో పాటు ఎమ్మెల్యేలు సిహెచ్ రమేష్ బాబు, రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, జడ్పీ చైర్పర్సన్ నేలకొండ అరుణ రాఘవరెడ్డి డైరెక్టర్‌కు వేణు కి అభినందనలు తెలిపారు.



## శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

ఇల్లందకుంట, మార్చి 27 (మనం న్యూస్)ః ఈ నెల 28 నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించాలని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. దేవస్థానంలో 13 రోజుల పాటు నిర్వహించనున్న బ్రహ్మోత్సవ జాతర ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సోమవారం దేవస్థానం ఆవరణలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతరను తిలకించడానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లను చేపడుతున్నట్లు చెప్పారు. గతంలోకన్న అద్భుతంగా, కన్నులపండువగా జాతరను నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని, మంచినీరు, భోజనం, టాయిలెట్స్, శానిటేషన్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మధ్యాహ్నం 1.30 గంటల లోగ కళ్యాణం పూర్తి చేసి, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించాలని పేర్కొన్నారు. అవసరం మేరకు అదనంగా మంచినీటి సరఫరా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. మంగళవారం నుండి జాతర ముగిసే వరకు జాతర ఏర్పాట్లను ప్రతిరోజూ తాను స్వయంగా పర్యవేక్షించనున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్ మాట్లాడుతూ జాతరను గతంలోకన్న గొప్పగ జరిగేలా చూస్తానని, జాతర కొరకు ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కొరకు టిఎస్ ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు క్యూ లైన్ లో వచ్చేలా బారికేడ్ లను ఏర్పాటు చేసినట్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు, కోనేరు వద్ద స్నానాలు చేసే క్రమంలో ఎలాంటి

మిగతా 2లో..

## సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులను ప్రారంభించిన కెటిఆర్



2లో

## తెలంగాణ వనరులను ఆంధ్రా కంపెనీలకు ధారాదత్తం చేస్తోన్న కెసిఆర్

- బంగారు తెలంగాణ అంటూ దోపిడీకి పాల్పడుతున్నారు

- మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట కోట్లాది నిధులు దిగమింగారు

: సిఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క

2లో



## ఆర్జీల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ



పెద్దపల్లి,మార్చి27(మనం ప్రతినిధి): ఆర్జీల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణ, కుమార్దీపక్లతో కలిసి ప్రజల నుండి ఆర్జీలను (49) స్వీకరించారు. స్వీకరించిన ఆర్జీలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్లో ఉంచరాదని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులను ప్రారంభించిన కెటిఆర్

రాజన్న సిరిసిల్ల, మార్చి 27 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల డిపో నుండి కాకినాడ, వరంగల్లకు నూతనంగా నడుపనున్న రెండు సూపర్ లగ్జరీ, రెండు డీలక్స్ బస్సులను మంత్రి కెటిఆర్, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ లు సోమవారం ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ రమణ, సారయ్యా, ఎమ్మెల్యే లు చెన్నమనేని రమేష్ బాబు, సుంకె రవి శంకర్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ బి సత్య ప్రసాద్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్యా, రైతు బంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్యా, ఆర్డీఓ టి శ్రీనివాస్ రావులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి..

అవాంఛనీయ ఘటనలు జరగకుండా గజఈతగాళ్లను నియమించినట్లు వివరించారు. తాత్కాలిక మరుగుదొడ్లతోపాటు, మొబైల్ టాయిలెట్లు, షీ టాయిలెట్ల ఏర్పాటు, మెడికల్ టీం ఏర్పాట్లతో పాటు భక్తులు దేవాలయంలోకి ప్రవేశించి తిరిగి బయటకు వెళ్లే వరకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పాడి కౌశిక్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ కనుమళ్ల విజయ, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, డిసిపి శ్రీనివాస్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్, ఎంపిపి పావని, ఆర్డీఓ హరిసింగ్, ఏసీపీ వెంకట్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు, ఎంపిపిలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## పరీక్ష ప్యాడ్లపై ఎమర్జెన్సీ నెంబర్లను ముద్రించి పంపిణీ చేసిన ఎస్సై

వీణవంక-మార్చి27(మనం న్యూస్) : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో సోమవారం ఎస్సై శేఖర్రెడ్డి '' పోలీసులు-మీకోసం '' కార్యక్రమంలో భాగంగా పదవతరగతి విద్యార్థులకు ఎమర్జెన్సీ హెల్ప్లైన్ నంబర్లు అయిన డయల్100,181,1098,1930ముద్రించిన పరీక్ష ప్యాడులతో పాటు వాటర్ బాటిల్స్ ,పెన్నులనుఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎలాంటి అత్యవసరసమయంలోనైనా డయల్ 100కు కాల్ చేసినట్లయితే తక్షణమే పోలీస్ సహాయం పొందవచ్చన్నారు. పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా ,వేధింపులకు గురిచేసినా ,వీధిపిల్లలను, బాలకార్మికులను,అక్రమ రవాణకు గురైన పిల్లలు, తప్పిపోయిన బాలలు,బాల్యవివాహాలు నిలుపుదలకై 1098టోల్ఫ్రీనంబర్కు కాల్ చేయాలన్నారు. అలాగే సైబర్ నేరగాళ్ల ద్వారా ఆర్థిక మోసాలకు గురైనవారు 1930 ట్రోల్ఫ్రీనంబర్కు కాల్చేస్తే తిరిగి స్వాధీనం చేసుకోవచ్చన్నారు. గృహహింస,వరకట్న ,లైంగిక వేధింపులు ఎదుర్కొనే మహిళలు మహిళ హెల్ప్లైన్ నెంబర్ 181 కు కాల్చేయాలన్నారు. విద్యార్థులు ఎమర్జెన్సి నంబర్ల పట్ల అవగాహన కలిగి ప్రతికూల పరిస్థితుల్లో అప్రమత్తంగా వ్యవహరించి పోలీసుల సహాయంతో ప్రమాదం నుండి రక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి అశోక్రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతి'తో గ్రామాల సర్వతోముఖాభివృద్ధి

### రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల మార్చి 27 (మనం న్యూస్)సి ఎం కేసీఆర్ ప్రారంభించిన పల్లెప్రగతి కార్యక్రమం వల్ల గ్రామాలుసర్వతోముఖాభివృద్ధి బాట పట్టాయనీ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ఆదివారం ఐడిఒసి లో నిర్వహించిన జాతీయ పంచాయితీ అవార్డ్ పురస్కారాల్లో భాగంగా 9 కేటగిరీల్లో మొదటి మూడు స్థానాల్లో ఉత్తమంగా నిలిచిన 27 పంచాయతీల సర్పంచులకు మంత్రి ప్రశంసాపత్రాలను అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం వల్ల గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, మొక్కల పెంపకం, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం వంటి పనుల వల్ల గ్రామాల రూపురేఖలే మారాయన్నారు. సర్పంచులు, అధికారులు సమష్టిగా కృషిచేయడం వల్లనే మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డు నిర్మాణం, ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ, కంపోస్టు షెడ్లు, నర్సరీలు, వైకుంఠ ధామాల నిర్మాణం వంటి వసతులు ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో 20 ఉత్తమ గ్రామ పంచాయతీలను ప్రకటిస్తే అందులో 19 పంచాయతీలు తెలంగాణ రాష్ట్రానికి చెందినవి కావడం గర్వకారణమన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వంద శాతం ఓడీఎఫ్ ప్లస్ సాధించిందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని మంత్రి గుర్తు చేశారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే అధికారులు, ప్రజాప్రతినిధులు మరింత చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ దావా వసంత మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తున్నదన్నారు. అన్ని మౌలిక సదుపాయాలు, అభివృద్ధి తో కూడిన మన గ్రామాలను చూసి దేశం




ఆశ్చర్యపోతున్నదన్నారు.స్థానిక శాసన సభ్యులు డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమంగా నిలిచిన గ్రామ పంచాయతీలను స్ఫూర్తిగా తీసుకుని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు ముందుకు సాగాలన్నారు. జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష మాట్లాడుతూ ఉత్తమ పంచాయతీలుగా ఎన్నికయ్యేందుకు కృషి చేసిన ప్రజాప్రతినిధులు, అధికారు లు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఇందులో వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు డిసి ఎమ్మెస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, రమేష్ బాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నుస్తులాపూర్కు ఉత్తమ ఉమెన్ ఫ్రెండ్లీ అవార్డు

తిమ్మాపూర్, మార్చి 27 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామపంచాయితీ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉమెన్ ఫ్రెండ్లీ అవార్డుతో మొదటి స్థానం కైవసం చేసుకుంది. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన దీన్ దయా ల్ ఉపాధ్యాయ పంచాయతి సతత్ వికాస్ పురస్కా రం జిల్లా స్థాయి జాతీయ పంచాయితీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ రావుల రమేష్కు ప్రశంస పత్రాన్ని, బహుమతిని మంత్రి గంగుల కమలాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్లు అందించారు. మానకొండూర్ నియోజకవర్గంలోని గ్రామపంచాయితీలలో పేదరికంలేని, మెరుగైన జీవనోపాధి పంచాయితీ, ఆరోగ్య కరమైన పంచాయితీ, చైల్ ఫ్రెండ్లీ పంచాయితీ, నీటి తగినంత పంచాయతీ, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయితీ, పంచాయతీలో స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు, సామాజిక భద్రత కలిగిన పంచాయతీ, పంచాయితీ విత్ గుడ్ గవర్నెన్స్, మహిళా స్నేహ పూర్వక పంచాయతీ అనే అంశాలపై కృషి చేసి ప్రగతిని సాధించిన గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామపంచాయితి సిబ్బందికి అవార్డు లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ...మానకొండూరు నియోజకవర్గం ప్రతి రంగంలో మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధిని సాధించిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి ప్రారంభించిన పల్లె ప్రగతి కార్యక్రమమును అధికారు లు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషిచేసి విజయవంతం చేశారన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని పల్లెల స్వరూపం పూర్తిగా మారిపోయిందన్నారు. పల్లెప్రగతి ద్వారా అభివృద్ధి పనులను గ్రామాలలో చేపట్టడంతో పల్లెల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. సర్పంచ్ రావుల రమేష్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నుస్తులాపూర్ కు ఉత్తమ ఉమెన్ ఫ్రెండ్లీ అవార్డు చాలా ఆనందంగా ఉంది అన్నారు. నుస్తు లాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. ఇటీవల జాతీయ స్థాయిలో చైల్డ్ ఫ్రెండ్లీ అవార్డు కూడా దక్కించుకుందన్నారు. రమేష్ అన్న కానుక పేరుతో గ్రామంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకి 5వేల116 రూపాయలు అందజేస్తున్నట్లు చెప్పారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. ఇప్పటికే అభివృద్ధిలో నుస్తులాపూర్ ముందు వరసలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, చొప్పదండి శాసనసభ్యులు సుంకే రవిశంకర్, సుడా చైర్మన్ జి.వి.రామకృష్ణ రావు, అదనపు కలెక్టర్లు జివి.శ్యాంప్రసాద్ లాల్, గరిమా అగర్వాల్, జెడ్పి సీఈఓ ప్రియాంక, ట్రైని కలెక్టర్లు లెనిన్ వాత్సల్ టోప్పో, డిపిఓ వీరబు చ్చయ్య, డిఆర్డిఓ శ్రీలత రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జువేరియా, డి డబ్ల్యు ఓ సబిత, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వనరులను ఆంధ్రా కంపెనీలకు ధారాదత్తం చేస్తోన్న కెసిఆర్



కొమురం భీమ్ ఆసిఫాబాద్, మార్చి 27 (మనం న్యూస్): మన సంపద మనకే, మన కొలువులు మనకే అని పోరాటం చేసి తెలంగాణ తెచ్చుకుంటే, ఇక్కడి సంపదను కెసిఆర్ దోపిడీ చేయడమే కాకుండా, ఇక్కడి వనరులను ఆంధ్ర బడాబాబుల కంపెనీలకు ధారాధత్తం చేస్తున్నారని సిఎల్పి నాయకులు భట్టి విక్రమార్క ఆరోపించారు. బంగారు తెలంగాణ అని ప్రచారం చేసుకుంటూ యావత్ రాష్ట్రాన్ని దోచుకుంటూ కెసిఆర్ కుటుంబ సభ్యులు జీవితాలను బంగారుమయం చేసుకుంటున్నారని విమర్శించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర కార్యక్రమం సోమవారంతో 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ నియోజకవర్గం, రెబ్బెన మండలం, కైరిగాం గ్రామం నుంచి ప్రారంభమైన పాదయాత్ర కొండపల్లి బోరింగ్, కాగజ్ నగర్ క్రాస్ రోడ్, ఇందిరానగర్, కుంజమేరగూడెం, నక్కలగూడెం, రెబ్బెన, గోలేటి క్రాస్ రోడ్, పులి కుంట, రేపల్లెవాడ వరకు కొనసాగింది. పులికుంట వద్దకు చేరుకున్న భట్టికి బెల్లంపల్లి శివారులో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందదర్భంగా విక్రమార్క మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి అన్ని రంగాల్లో అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు. మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టుల పేరిట వందల కోట్ల రూపాయల అవినీతి జరిగిందన్నారు.సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థకు ఇవ్వాల్సిన బొగ్గు గనుల కాంట్రాక్టులను ఆంధ్ర బడా బాబుల కంపెనీలకు కట్టబెడుతూ తెలంగాణ సంపదను, వనరులను కెసిఆర్ దోచిపెడుతోందని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత మిగులు బడ్జెట్ తో ఉన్న ధనిక రాష్ట్రంలో మరిన్ని ఆర్థిక వనరులు ప్రజలకు చెందుతాయని భావిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న పథకాలను కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం మాయం చేసిందన్నారు. భూమి, నిరుద్యోగ, ఆత్మగౌరవ, నీళ్ల సమస్యలు పరిష్కారం కాకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్న పథకాలు కూడా బిఆర్ఎస్ లేకుండా చేసిందన్నారు. అడవిలో ఉండి తరతరాలుగా వ్యవసాయం చేస్తున్న మాలి వంశస్తులకు ధరణి వచ్చిన తర్వాత భూమిపై పట్టా హక్కు లేకండా చేసిన కెసిఆర్ ప్రభుత్వం మాలి వంశస్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని విమర్శించారు. కెసిఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కాంతో తెలంగాణ సమాజానికి తలవొంపులు తెచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు పరచడం బిజెపి అనుసరిస్తోన్న నియంతృత్వ విధానాలకు నిదర్శనమన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ చాలా పటిష్టంగా ఉందని, కాంగ్రెస్ కు మోసం చేసిన ద్రోహి సక్కు ను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పార్టీ క్యాడర్ కసితో ఉందని వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండాను ఎగరవేయడానికి పార్టీ కార్యకర్తలు తపనతో

# ప్రశ్నించే గొంతుకలను బిజెపి ప్రభుత్వం అణిచివేస్తుంది

## నిరసన దీక్షలో డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్




రాజన్న సిరిసిల్ల, మార్చి 27 (మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీపై పార్లమెంట్ లో ఎంపీగా అనర్హత వేటును వ్యతిరేకిస్తూ సోమవారం జిల్లా కేంద్రంతో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ కుటుంబాన్ని ఇబ్బంది పెడుతూ బిజెపి కేంద్రప్రభుత్వం మానసిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. ఏకంగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి, కోట్లాదిమంది అభిమానాన్ని కూడాకొట్టుకున్న రాహుల్ గాంధీని చూసి భయపడి పరువు నష్టం దావా కేసులో తీర్పు వచ్చిన 24 గంటల్లోనే పార్లమెంటు సభ్యత్వాన్ని తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదే రోజు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఆందోళనలు చేయడం జరిగిందని, ప్రతిపక్షాలు కూడా కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ రాహుల్ గాంధీకి మద్దతు పలుకుతున్నాయన్నారు. బిజెపి విధివిధానాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడబోరని ఇప్పటికే తమ అగ్రనేత తమకు డర్ మత్ అనే సందేశాన్ని ఇచ్చారన్నారు. 2014 లోక్ సభలో అదాని ప్రపంచంలో అత్యంత సంపన్నులలో రెండోవాడు ఎలా అయ్యాడని ప్రశ్నిస్తే, దానికి జవాబు చెప్పవలసింది పోయి రాహుల్ గాంధీ మాట్లాడినదాన్ని అసెంబ్లీ నుండి తొలగించడం జరిగిందన్నారు. సూరత్ లో పెట్టిన పరువు నష్టం కేసులో సూరత్ కోర్టుకు రాహుల్ గాంధీ వెళ్లి వివరణ ఇవ్వడం జరిగిందన్నారు. లోక్ సభలో రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతుందని, అందుకే తీర్పు వచ్చిన 24 గంటల్లోనే పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేశారన్నారు.రాహుల్ గాంధీని లోక్ సభ నుంచి తొలగించినంత మాత్రాన బిజెపి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను,అదానీ ప్రపంచంలోనే రెండో సంపన్నుడిగా ఇలా ఎదిగాడో చెప్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఢిల్లీలోనే కాదు గల్లీలో కూడా ప్రశ్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్,సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినీలను అభినందించిన కెటిఆర్



గంభీరావుపేట, మార్చి 27 (మనం న్యూస్): ఉమెన్స్ ఫ్రెండ్లీ యుటెన్సిల్ సపోర్టర్ వంటమిత్ర ప్రాజెక్టు రూపొందించిన గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ విద్యార్థిని వినీలను మంత్రి కేటీఆర్ అభినందించారు. సోమవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినికి మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. కేరళలో నిర్వహించిన సౌత్ ఇండియా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో తృతీయ స్థానం సాధించిన సందర్భంగా వినీలను కెటిఆర్ ప్రత్యేకంగా అభినందించారు.టి హబ్ కు నమూనాను తీసుకుని రావాల్సిందిగా సూచిస్తూ మార్కెటింగ్ చేసుకోవడానికి తగిన సహకారాన్ని అందిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బొయన్న గారి నారాయణ గౌడ్, ఉపాధ్యాయులు తాడూరి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు బంధు ప్రకటించాలి



మెట్ పల్లి, మార్చి 27 ( మనం న్యూస్): ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా ఉన్న రాష్ట్రంలోని జర్నలిస్టులకు జర్నలిస్ట్ బంధు ప్రకటించాలని టియుడబ్ల్యుజే మెటఖ పల్లి ప్రెస్ క్లబ్, ప్రింట్ మీడియా అధ్యక్షులు ఆగ సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం టియూడబ్ల్యూజే మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆగ సురేష్ మాట్లాడుతూ జర్నలిస్ట్ ల భవిష్య నిధి ఏర్పాటు, ప్రెస్ భవన్ నిర్మాణం, దళిత జర్నలిస్ట్ లకు దళిత బంధు, జర్నలిస్ట్ లకు జర్నలిస్ట్ బంధు, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్ల మంజూరు వంటి అంశాలను స్థానిక ఎమ్మెల్యే తో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తీర్మానం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్ట్ లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ జీతం,ఉద్యోగ భద్రత లేకుండా శ్రమిస్తున్నారు అని జర్నలిస్ట్ బంధు ను ప్రకటించి, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేయాలని, దళిత బంధు పథకాన్ని అర్హులైన దళిత జర్నలిస్ట్ లకు అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి భూరం సంజీవ్ ఉపాధ్యక్షులు మహ్మద్ అజీమ్, మాసుల ప్రవీణ్, గౌరవ అధ్యక్షుడు, జిల్లా సంయుక్త కార్యదర్శి దాసం కిషన్, కోశాధికారి అలలా రాజేష్, సంయుక్త కార్యదర్శులు జంగం విజయ్, తరి రాజశేఖర్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఓంకారి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు ఎస్.కె రఫీ ఉల్లా,ఎస్.కె సాజిద్, సోయల్ హుస్సేన్, ఎండి అజీముద్దీన్, గంట రామ్మోహన్ రావు, దాసం శ్రీనివాస్, పుంద్ర శశికాంత్ రెడ్డి, మాధస్తూ రాజేష్, సభ్యులు మహ్మద్ హైమద్, మోసిన్, ఫిరోజ్ ఖాన్, మురళి,ముత్యాల రమేష్, కలిం, జోరిగే శ్రీనివాస్, మసూద్, మహేందర్లు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో అందుబాటులోకి రూట్ కెనాల్ ట్రీట్మెంట్

### వెల్లడించిన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ మురళీధర్ రావు



రాజన్న సిరిసిల్ల,మార్చి27(మనం న్యూస్):మంత్రి కే తారక రామారావు ప్రత్యేక చొరవతో సిరిసిల్ల జిల్లా ఆసుపత్రిలోనీ డెంటల్ విభాగంలో సోమవారం ఆర్జీవి, ఎండోమోటర్, డెంటల్ ఎక్స్రే మెషిన్ను ఇన్స్టాల్ చేసారు. ఫలితంగా ప్రజలకు రూట్ కెనాల్ ట్రీట్మెంట్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ విషయాన్ని జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ మురళీధర్ రావు తెలిపారు.

## కరీంనగర్‌లో కాంగ్రెస్ నిరసన దీక్ష



కరీంనగర్, మార్చి 27 (మనం న్యూస్):కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఖండిస్తూ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని కోర్టు చౌరస్తా వద్ద సోమవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వైద్యులు అంజన్ కుమార్, మడుపు మోహన్, జిల్లా కాంగ్రెస్ సంబంధ సంఘాల అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, యం. డి .తాజ్, శ్రావణ్ నాయక్, శ్రీమతి కర్ర సత్య ప్రసన్నారెడ్డి, మెనేని రోహిత్ రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మల్యాల సుజిత్ కుమార్, సయ్యద్ అఖిల్, గడ్డం విలాస్ రెడ్డి, రాచకొండ ప్రభాకర్, నాగి శేఖర్, మామిడి అనిల్, ఎస్.ఎల్ గౌడ్, కొమ్మెర రవీందర్ రెడ్డి, సాయిని రవి, పూదరి అరుణ శివ, రాజిరెడ్డి, రామి రెడ్డి, స్వామి రెడ్డి, సొల్లు బాబు, సారంగపాణి, తిరుపతి రెడ్డి, పురుమల్ల మనోహర్, సాహెబ్ హుస్సేన్, రామా రావు, రోళ్ల సతీష్, గవ్వ రాజేందర్ రెడ్డి, గోపు మల్లారెడ్డి, బొమ్మరవెని తిరుపతి, ఇమ్రాన్, ఖలీమ్, హైమద్, దన్ను సింగ్, సంపత్, కిరణ్, వెంకన్న, లయీక్, లావణ్య, స్వప్న, బొబ్బిలి విక్టర్, సలీ మొద్దిన్, గోపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పులి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విధులలో చేరిన అంగన్వాడి టీచర్



రామగిరి,మార్చి 27 మనం న్యూస్ : రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్ అంగన్వాడి టీచర్ మాటేటి వరలక్ష్మి సోమవారం విధులలో చేరినట్లు సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు,ఐసీడీ ఎస్ సూపరవైజర్ ఎం.శారధ తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న టీచర్ శేషరత్నం ఎస్టీపీపీలో న్యూమరేడ్ పల్లికి బదిలీపై వెళ్లారు.వరలక్ష్మి పెద్దంపేట నుండి బదిలీపై వచ్చిందని మంథని ఐసీడీఎస్ సీడీపీవో పద్మశ్రీ తెలిపారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘ భవనం ప్రారంభం



జగిత్యాల మార్చి 27 (మనం న్యూస్)జగిత్యాల పట్టణంలో 10 లక్షలతో నూతనంగా నిర్మించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘ భవనాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంఛార్జి ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, భారాస పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, కౌన్సిలర్ జంబర్తి రాజ్ కుమార్,పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుమ్ముల అంజయ్య ,ఊఇఅ డైరెక్టర్ అరుమల్ల పవన్,ఉపాధ్యక్షులు రాజు,ప్రధాన కార్యదర్శి రజనీ కాంత్ ,కార్యవర్గ సభ్యులు రాజేష్ నవీన్, అశోక్ ,ఉపేందర్ ,రవి, నాయకులు అర్బన్ మండల రైతుబంధు సమితి కన్వీనర్ శంకర్, మాజీ అధ్యక్షులు జుంబార్తి శంకర్,నాచు పల్లి రెడ్డి,బింగి, రాజేశం,గుమ్ముల శంకర్,ఆరుముళ్లనారాయణ,కట్ల కుంట శంకర్, గంగారాం,జుంబర్తీ రమేష్,గంగారెడ్డి,కొలగని సత్యం,,కౌన్సిలర్ కుసరి అనిల్ ,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,ఉప అధ్యక్షులు దూమాల రాజ్ కుమార్,యూత్ అధ్యక్షులు గిరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ చంద్ర మహా ప్రసాదం ఎమ్మెల్యేకు అందజేత



ఎలిగేడు,మార్చి 27 మనం న్యూస్ : భద్రాచల సీతారామచంద్ర మహాప్రసాదాన్ని సోమవారం ఎలిగేడు మండల కేంద్రంలోని మధుర ఫంక్షన్ హాల్లో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి బిఆర్ఎస్ నాయకులు తాటిపెల్లి సతీష్‌బాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్థ సేవతో ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం ప్రజలే ఆయన బలగంగా భావించి ఆయన చేసిన అభివృద్ధి పనులు మూడోసారిగా ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా కావాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ సీతారామచంద్ర స్వామి వారిని వేడుకోవడం జరిగిందన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్‌లత, మంద మకరంద**




జగిత్యాల, మార్చి 27 (మనం న్యూస్): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు సంబంధిత అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 24.ఫిర్యాదులు, వినతులు వచ్చాయి . ఈ కార్యక్రమంలోఆర్డీవోలు వినోద్ కుమార్ మాధురి ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై అనర్హత వేటు అప్రజాస్వామికం

**ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కేంద్ర కమిటి సభ్యులు జోజిరెడ్డి**




కరీంనగర్, మార్చి 27 (మనం న్యూస్):ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు పరుస్తూ బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పూర్తిగా అప్రజాస్వామికమని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి ఒక ప్రకటనలో అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి అనైతిక చర్యలను దేశ ప్రజలే కాకుండా యావత్ ప్రపంచం వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థకు ఇలాంటి నిర్ణయాలు పూర్తిగా గొడ్డలి పెట్టుగా నిలుస్తాయని తెలిపారు. మోది కుటుంబం పై చేసిన ఆరోపణల పై సూరత్ కోర్టు ఆయనకు రెండు సంవత్సరాల శిక్షవిధిస్తూ తీర్పు ఇవ్వడం తో పాటు పై కోర్టులో ఆశ్రయించేందుకు నెలరోజుల గడువు కూడా ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. ఈ సమయంలోనే రాహుల్ గాంధీ దోషిగా పేర్కొంటూ అతని పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు పరచడంపై యావత్ దేశంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని జోజిరెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు 'మోది' సర్కార్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సరికాదని మండిపడ్డారు. ఇలాంటి చర్యలను పార్టీల కతీతంగా రాజకీయ మేధావులు, విశ్లేషకులు ఖండిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా మోది సర్కార్ ప్రతిపక్షాల గొంతు నొక్కె చర్యలను మానుకోవాలని, లేని పక్షంలో ప్రజలే తగిన బుద్ది చెబుతారని హెచ్చరించారు.

# చిన్నారుల సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన కెటిఆర్

రాజన్న సిరిసిల్ల మార్చి 27, (మనం న్యూస్): ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లల సంరక్షణ చూసేందుకు వీలుగా రాజన్న సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన క్రచ్‌ను రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన క్రచ్ చిన్నారులున్న మహిళా ఉద్యోగులకు అత్యంత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. క్రచ్ లో తాగు నీటి సదుపాయం, చల్లని నీరు, వేడి నీరు, వంట సామాగ్రి, టాయిలెట్, ఆట వస్తువులు, నిద్రపోవడానికి కావలసిన ఏర్పాట్లు, వస్తువులు భోజనాన్ని నిలువ చేసుకోవడానికి కావలసిన వస్తువులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆహ్లాదకర వాతావరణంలో ఆడుకోవడానికి అవసరమైన పజిల్స్, ఆట వస్తువులు , ఆట బొమ్మలు, స్మార్ట్ టీవీ,అవుట్ డోర్ ఆట వస్తువులు, విశ్రాంతి తీసుకోవడానికి ఊయలలు, పడుకోవడానికి అవసరమైన వస్తువులు, అలాగే బాలింతలు పాలివ్వడానికి బ్రెస్ట్ ఫీడింగ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం తదితరులు పాల్గొన్నారు.



## బిసి సబ్సిడీ రుణాలను తక్షణమే విడుదల చేయాలి

**బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్**



కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 27 (మనం న్యూస్): బిసి సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సబ్సిడీ రుణాలను వెంటనే మంజూరు చేయాలని బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం కార్యాలయంలో బిసి యువజన సంఘం నగర ఉపాధ్యక్షుడు బండమీది జీవన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి తొమ్మిదేళ్ల గడుస్తున్నప్పటికీ బిసి సబ్సిడీ రుణాలు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. జిల్లావ్యాప్తంగా 19వేలపైగా సబ్సిడీ రుణాల కోసం మంజూరు చేసుకుంటే ఇప్పటివరకు రుణాలను మంజూరు చేయలేదని, కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న దరఖాస్తుదారులకు నిత్యం నిరాశే ఎదురవుతోందన్నారు. సబ్సిడీ రుణాలు వస్తే చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొని జీవనోపాధి పొందాలనుకున్న వారి ఆశలు అడియాశలు అయ్యాయన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే సబ్సిడీ రుణాలను మంజూరు చేసి అణగారిన వర్గాలైన బిసిలను ఆదుకోవాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాటా వేణుగోపాల్, కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు వీణవంక దిలీప్, నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

## కన్నాపూర్ లో పోషణ్ పక్వాడా



శంకరపట్నం, మార్చి 27 (మనం న్యూస్): శంకరపట్నం మండలం కన్నాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఐసిడిఎస్ అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పోషణ ఆహారంపై, పరిశుభ్రతపై, భోజన సమయంలో చేతుల శుభ్రం పట్ల క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆఫీజా, అంగన్వాడీ టీచర్లు గాజుల కాంత, కాటం రాజమణి, ఆయాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాపక్కపల్లికి జాతీయ ఉత్తమ పంచాయితీ అవార్డు



జమ్మికుంట రూరల్, మార్చి 27 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం పాపక్కపల్లి గ్రామపంచాయితీకి జాతీయ ఉత్తమ పంచాయితీ అవార్డు లభించింది.జాతీయ పంచాయితీ అవార్డుల ప్రదానోత్సావాల్లో భాగంగా పాపక్కపల్లి గ్రామపంచాయతీకి నీటి సమృద్ధి గల ఇంటింటికి నీరు అందించే ఉత్తమ గ్రామపంచాయతీగా మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా సోమవారం అవార్డును అందించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ గ్రామాలు ఎప్పుడైతే అభివృద్ధి సాధిస్తాయో దేశం కూడా అభివృద్ధి సాధిస్తాయని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయిస్తూ వాటిని అభివృద్ధి దిశలో తీసుకువెళ్తుందని కొనియాడారు. గ్రామపంచాయతీ అధికారులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎన్నికైన ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిపిలు, జడ్పీటిసి సభ్యులను మంత్రి అభినందించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకే రవి శంకర్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్, జడ్పీసీఈఓ ప్రియాంక, స్థానిక సంస్థల కలెక్టర్ గరీమ అగర్వాల్ ,జమ్మికుంట జడ్పీటిసి సభ్యులు శ్రీరామ్ శ్యామ్, పాపక్కపల్లి సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన కౌశిక్ రెడ్డి

ఇల్లందకుంట, మార్చి 27 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. సోమవారం మండలంలో పర్యటించిన ఆయన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా వారికి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మండలంలోని శ్రీరాములపల్లి, కనపర్తి, వాగొడ్డు రామన్నపల్లి, బూజునూరు, సీతంపేట, రాచపల్లి, మల్లన్న పల్లె, టేకుర్తి, గడ్డివానిపల్లి, చిన్న కోమటిపల్లి గ్రామాల్లోని 32 మంది లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లిన ఆయన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి అండగా కెసిఆర్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉంటారన్నారు. కెసిఆర్ అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో ఇంటింటికి కెసిఆర్ సంక్షేమ పథకాల పేరుతో వెళ్లడం జరుగుతుందన్నారు. పథకాల వల్ల లబ్ధిదారులకు చేకూరుతున్న మేలును తెలుసుకోవాలన్న ఉద్దేశంతో ఇంటింటికి కౌశిక్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పావని వెంకటేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌ను ఘనంగా సన్మానించిన ముదిరాజ్ సంఘ నాయకులు



శంకరపట్నం, మార్చి 27 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్‌ను సోమవారం శంకరపట్నం మండల ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఆయన నివాసానికి వెళ్లిన సంఘం నాయకులు ఆయనను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు రాయిశెట్టి చంద్రయ్య, శంకరపట్నం వాసులు మానకొండూరు నియోజకవర్గం యువజన విభాగం ఇంచార్జ్ గూళ్ళ రాజు, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు నూనె అశోక్ , ముదిరాజ్ మహాసభ యువజన విభాగం శంకరపట్నం మండలం అధ్యక్షులు పోలు భరత్, ప్రధాన కార్యదర్శి రావణ వేణి కుమార్, ఉపాధ్యక్షులు పూదరి నాగరాజు, లింగాపూర్ మాజీ సర్పంచ్ పోలవేణి బిక్షపతి, సైదాపూర్ గ్రామ ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులు మద్ది పవన్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## అంకితభావంతో పని చేస్తేనే సహకార సంఘాల అభివృద్ధి

### సింగిల్ విండో చైర్మన్ నర్సయ్య యాదవ్



కోనరావుపేట, మార్చి 27 (మనం న్యూస్): రైతులు, బ్యాంకు సిబ్బంది, అధికారులు అంకిత భావంతో పనిచేసినప్పుడే సహకార సంఘాలు సమర్థవంతంగా పనిచేస్తూ, అభివృద్ధి బాటన పయనిస్తాయని రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట సింగిల్ విండో చైర్మెన్ బండ నర్సయ్య అన్నారు. కోనరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అవరణలో సోమవారం నర్సయ్య అధ్యక్షతన సర్వ సభ్యసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఇవో కేశవులు సంఘం ఆదాయ వ్యయాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా బండ నర్సయ్య మాట్లాడుతూ సంఘం పరిధిలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, వాటిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రైతులు తీసుకున్న రుణాలను ఎప్పటికప్పుడు బకాయిలు చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. సింగిల్ విండో ఆధ్వర్యంలో రైతులకు సకాలంలో ఎరువులను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు, ఎంపిటిసి సభ్యులు నరసింహచారి, రైతులు పాల్గొన్నారు.

## దళితబంధు లబ్దిదారులు రైస్ మిల్లు స్థాపించడం గొప్ప నిర్ణయం

### రైస్ మిల్లు ప్రారంభించిన మంత్రి



రాజన్న సిరిసిల్ల, మార్చి 27, (మనం న్యూస్): దళిత బంధు లబ్ధిదారులు రైస్ మిల్లు స్థాపించడం గొప్ప నిర్ణయమని రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు.ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామ శివారులో దళిత బంధు పథకంలో మంజూరైన రైస్ మిల్ ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దళిత బంధు లబ్దిదారులను రైస్ మిల్ యూనిట్ స్థాపన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన చేయూతతో రైస్‌మిల్లును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవాలని సూచించారు. రాష్ట్రం మొత్తానికి రైస్ మిల్ యూనిట్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

## తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంది జిల్లాలో అగ్రస్థానం

### సంఘం అధ్యక్షులు మధుకర్ రెడ్డి



శంకరపట్నం, మార్చి 27 (మనం న్యూస్): తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిందని సంఘం అధ్యక్షులు కేతిరి మధుకర్ రెడ్డి అన్నారు. సోమవారం నిర్వహించిన సంఘం మహాసభలో ఆయన మాట్లాడుతూ రానున్న సీజన్‌లో సంఘంలో స్వల్ప కాలిక రుణాలు తీసుకున్న రైతులకు పెట్టుబడి సహాయంగా ఎకరానికి 10 వేల రూపాయల ఎరువులను అందిస్తామని, తిరిగి పంట చేతికి వచ్చిన తర్వాత వాటిని చెల్లించాలని సూచించారు. తాడికల్ సంఘానికి సహాయ సహకారాలు అందిస్తున్న జిల్లా సహకార సహకార అధికారి, జిల్లా ఆడిటర్, కార్యాలయ సిబ్బందితోపాటు సంఘ సభ్యుల అవసరాలకు సకాలంలో దీర్ఘకాలిక, స్వల్ప కాలిక అప్పుల అందిస్తున్న జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం పరిధిలోని రైతులకు వ్యవసాయ సస్యరక్షణ చర్యలు నిమిత్తం తగు సూచనలు ఇచ్చారు. సంఘం పురోభివృద్ధి ధ్యేయంగా భావించి సంఘమును సరైన మార్గంలో నడిపించాలని తెలిపారు. ఈ మహాసభలో సీఈవో కొరిమి వేణుమాధవ్ జమ ఖర్చు వివరాలు సంఘం సభ్యులకు రైతులకు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు నరహరి వెంకటరమణారెడ్డి.కార్యవర్గ సభ్యులు తిరుపతి సమ్మయ్య, దొంగల రాములు, కలకుంట్ల సత్యనారాయణ రావు, మాచర్ల పద్మ, శేషచారి, జూల శ్రీనివాస్, తాండ్ర స్వరూప, మేడిశెట్టి శ్రీనివాస్ ,వెంగళ ప్రవీణ్ ,పోలాడి హనుమంతరావు, బాకారపురవి. సీఈవో కొరిమి వేణుమాధవ్. అసిస్టెంట్ సీఈఓ పోలు వీరస్వామి, కంప్యూటర్ ఆపరేటర్ సతీష్, రైతులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట పంచాయతీకి స్వయం సమృద్ధి అవార్డు

### మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా సర్పంచ్‌కు ప్రదానం



గంభీరావుపేట, మార్చి 27 (మనం న్యూస్): ఉత్తమ స్వయం సమృద్ధి వసతుల్లో గంభీరావుపేట మీద గ్రామపంచాయతీ అవార్డుకు ఎంపికైంది. సోమవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవాల్లో రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా మేజర్ పంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్‌కు అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, ఎంపిపి వంగ కరుణ, జెడ్పిటిసి సభ్యులు కొమిశెట్టి విజయ, ఎంపిడివో శ్రీనివాస్‌లతోపాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

## బండిని పరామర్శించిన గంగుల కమలాకర్



కరీంనగర్, మార్చి 27 ( మనం న్యూస్): బిజెపి రాష్ట్ర అధ్యక్షులు. పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ అత్తమ్మ వనజ సోమవారం తెల్లవారుజామున మృతి చెందగా, మంత్రి గంగుల కమలాకర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేయర్ వై.సునీల్ రావు, టిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ రోడ్డు సాధన కోసం మహా పాదయాత్ర



గంభీరావుపేట, మార్చి 27 (మనం న్యూస్): గంభీరావుపేట మండలం కొత్తపల్లి ఎల్లమ్మ గుడి ఆర్ అండ్ బి రోడ్డు నుండి సిద్దిపేట జిల్లా సరిహద్దులోని శివాజినగర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ సోమవారం అఖిల పక్షం ఆధ్వర్యంలో మహా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు మూడు కిలోమీటర్ల వరకు పాదయాత్ర చేపట్టారు. పది రోజుల్లో రోడ్డు మంజూరు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువసేన జిల్లా అధ్యక్షులు గణేష్, జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షులు పరశురాములు గౌడ్, జెఎసి నాయకులు వంగ శ్రీనివాస్ రెడ్డి, దమ్మ శీను, రాజులతోపాటు కొత్తపల్లి, రాజపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కి బాల్య మిత్రుల ఘనసన్మానం

రామగిరి,మార్చి 27 మనం న్యూస్ : రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో ఆవరణలో సోమవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావును బాల్య మిత్రులు గణసన్మానం చేశారు. రత్నాపూర్ ప్రభుత్వం పాఠశాలలో 1990 వ సంవత్సరంలో విద్యనభ్యసించిన 7వ తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు అందరూ కలసి సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ను శాలువాతో సన్మానించి,జ్ఞాపికను అందజేశారు. రత్నాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పదంలో ముందుకు సాగిస్తూ జిల్లాస్థాయి అవార్డును అందుకున్న సందర్భంగా వీరు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ



విద్యార్థులు కలవేన రవి, ముక్కెర సతీష్‌గౌడ్, మన్నా ల రవి,పానగంటి వీరేశం, గుర్రం లక్ష్మణ్,బుదారపు మధున య్య, బుద్దార్థి శ్రీని వాస్,మిట్ట శ్రీనివాస్,పబ్బ సదానందం గౌడ్, సెక్రెటరీ పెండ్లి రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను, కూలీలను దోచుకుంటూ..

# కార్పొరేట్ సంస్థలను బలోపేతం చేయడమే బిజెపి లక్ష్యం

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 27 (మనం న్యూస్): బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను, కూలీలను వారి హక్కులను హరిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు అప్పనంగా అప్పగించడమే పనిగా పెట్టుకుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. కరీంనగర్‌లో రెండు రోజులపాటు జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత కౌన్సిల్ సమావేశాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కుతూ ప్రతిపక్షాలు లేకుండా చేయాలనే కుట్రతో నియంతృత్వ ధోరణితో పరిపాలన కొనసాగి స్తుందన్నారు. వ్యవసాయాన్ని వ్యవసాయ రంగాన్ని వ్యవసాయ అనుబంధ కూలీల హక్కులకు రక్షణ లేకుండా పోతుందని, వారి హక్కులను హరిస్తూ చట్టాలను మారుస్తూ కూలీల పొట్టల కొడుతుందన్నారు. అట్టడుగు వర్గాల హక్కుల సాధన కోసం వారి రక్షణ కోసం దేశంలో సమాచార హక్కు చట్టం, అటవీ భూముల హక్కుల చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం,రెవెన్యూ చట్టం తీసుకురావడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమైందన్నారు. నేడు దేశంలో వామపక్షాల ప్రతినిధులు చట్టసభల్లో




లేకపోవడం మూలంగా పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలందరికీ అన్యాయం జరుగుతుందన్నారు. ఒకే దేశం, ఒకే పన్ను పేరుతో పేద ప్రజలపై అనేక భారం మోపుతున్న బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు కార్మికులు, కర్షకులంతా ఏకం కావాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సమస్యలు పరిష్కారానికి నోచు కోబడడం లేదని నీళ్ల,నిధులు, నియామకాల పేరుతో సాధించు కున్న తెలంగాణలో ఉద్యోగ అవకాశాలుకరువయ్యాయని రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో జరిగిన లీకేజీ వ్యవహారం పై సిట్టింగ్ జడ్జి ద్వారా సమగ్ర విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని 30 లక్షల మంది నిరుద్యోగులకు నమ్మ కాన్ని కలిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చాడ వెంకటరెడ్డి కోరారు. రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, రేషన్ కార్డు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర విస్తృత కౌన్సిల్ సమావేశాల్లో బి.కె.యం.యు జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గోరియా,జాతీయ కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు టి.వెంకట్రాములు,మోతె లింగారెడ్డి, రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు కలకొండ కాంతయ్య,నక్క బాల మల్లేష్,సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి,వ్యవసాయ కార్మిక సంఘం ఆఫీస్ బేరర్స్ కొయ్యడ సృజన్ కుమార్,తాటి వెంకటేశ్వర్లు, జంగయ్య,బాపు దుబాసి రాములు,బోయిని అశోక్,కయ్యం సుజాత తదితరులతో పాటు 33 జిల్లాల కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బీ ఆర్ ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం



జగిత్యాల మార్చి 27(మనం న్యూస్) జగిత్యాల జిల్లా కేంద్రం లో భారాస పార్టీ ఆత్మీయ సమ్మేళనం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆధ్వ ర్యం లోఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమం పతి ముఖంలో ఆనందం ముఖ్యమంత్రి కెసిఆర్ అభిమతమని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడం లో కార్యకర్తల పాత్ర కీలకమని అన్నారు. ఎమ్మెల్సీ కవితప్రోత్సాహం తో తాను రాజకీయాలకు రావడం జరిగిందన్నారు. కొందరు కేసీఆర్ పై,కవిత పై ,తన పైనా కూడా అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.అసత్య ప్రచా రాలు తిప్పి కొట్టే భాధ్యత బి అర్ ఎస్ పార్టీ కార్య కర్తలదే అన్నారు.కార్యకర్తలకు అన్ని విధాలుగా తాను అండగా ఉంటానని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర పథకాలు ఉన్నాయ న్నారు. యావత్ భారత దేశం కేసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుద న్నారు. మహా రాష్ట్ర సభ ఫుల్ సక్సెస్ అయిందని సంతోషం వ్యక్తం చేశారు.జెడ్పీ ఛైర్మెన్ దావా వసంత మాట్లాడుతూ కార్యకర్తల మద్దతుతోనే బి అర్ ఎస్ పార్టీ మళ్ళీ అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తల కోసం నిరంతరం శ్రమించి నాయకులు డా. సంజయ్ కుమార్ అని ప్రశంసించారు.అందరూ ఐకమత్యం తో ఉండి,మళ్ళీ బి అర్ ఎస్‌ను అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ



కొత్తపల్లి మార్చి 27 (మనం న్యూస్): కొత్తపల్లి మండలం లోని మల్కాపూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ ప్రారంభిం చారు . ఈ సందర్భంగా ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో అందత్వ నివారణ ధ్యేయంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . మల్కాపూర్ గ్రామంలో ఈ శిబిరం 16 రోజుల పాటు ఉంటుందని ఈ శిబిరంలో రీడింగ్ గ్లాసెస్ ఉచితంగా ఇస్తారని కంటి ఆపరేషన్లు ఉచితంగా చేస్తారని గ్రామంలోని 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పిట్టల కరుణా రవీందర్ , ఏఎంసీ చైర్మన్ రెడ్డవేని మధు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి , సర్పంచ్ గొట్ట జ్యోతి పోచయ్య, ఎంపిటిసి పండుగ గంగవ్వ నరసయ్య , జడ్పి కోఆప్షన్ సాబీర్, శిబిరం ఇన్చార్జి డాక్టర్ శ్రీకాంత్ శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసారం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి వల్లాల మల్లయ్య, గంగాధర లక్ష్మయ్య, కంటి డాక్టర్లు , ఏఎన్ఎంలు , ఉప సర్పంచ్ కాసారం గణేష్, వార్డు సభ్యులు కార్యదర్శి అభినవ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి కార్యక్రమానికి 215 అర్జీలు

### అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

కరీంనగర్,మార్చి27 (మనంన్యూస్): ప్రజా సమస్యల సత్వర పరిష్కా రానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 215 దరఖాస్తులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు నేరుగా అర్జీలను ఇస్తూ సమస్యలను గురించి అడిగి తెలుసుకుంటూ, వాటిని పరిష్కారించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రజావా ణిలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు పెట్టుకున్న అర్జీలకు అధికారులు ప్రాదాన్యం ఇచ్చి వెనువెంటనే పరిష్కరించాలని అన్నారు . ఈ సందర్భంగా, జిల్లా పంచాయతీ అధికారికి 18,తహసిల్దార్ కరీంనగర్ రూరల్ కార్యాలయానికి 47, తాసిల్దార్ మానకొండూర్14 దరఖాస్తులు, కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయానికి 4 ధరఖాస్తులు, మున్సిపల్ కార్పోరేషన్ కరీంనగర్ కార్యాలయానికి 13 ,వారధి 8 ధరఖాస్తులు, మిగిలిన శాఖలలన్నిటింకి కలిపి 111 ధరఖాస్తులను మొత్తం 215 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ జి.వి. శ్యాంప్రసాద్ లాల్ , ట్రైని కలెక్టర్ నవీన్ నీకోలస్, జడ్పీసీఈవో ప్రియాంక, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గోన్నారు.

## పర్లపల్లి గ్రామపంచాయితీకి అవార్డుల పంట



తిమ్మాపూర్, మార్చి 27 ( మనం న్యూస్): దీన్ దయాల్ ఉపాధ్యాయపంచాయత్ సతత్ వికాస్ అవార్డుల్లోని తొమ్మిది విభాగాల్లో ఐదింటిలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామం అవార్డులను గెలుచుకుంది. సోమవారం కరీంనగర్ కలెక్ట రేట్ ఆడిటోరియంలో నిర్వహించిన దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతి సతత్ వికాస్ పురస్కారం జిల్లా స్థాయి జాతీయ పంచాయితీ అవార్డుల ప్రధా నోత్సవ కార్యక్రమములో క్లీన్, గ్రీన్ పంచాయత్, హెల్తీ పంచాయత్, సెల్ఫ్ సఫిషియెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పంచాయత్, సోషల్లీ సెక్యూర్డ్ పంచాయత్ విభాగాల్లో ప్రథమ బహుమతులు, ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయత్ థీమ్ లో తృతీయ బహుమతిని సాధించింది. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల మీదుగా పర్ల పల్లి గ్రామ సర్పంచ్ మాదాడి భారతి అవార్డులను అందుకున్నా రు. గతంలో పర్లపల్లి 2020 నుంచి 2022 వరకు మూడేళ్ల పాటు ఉత్తమ గ్రామ పంచాయితి గా ఎంపికైంది.

## శారీరక దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించుటకు శిబిరాలు ఏర్పాటు

### జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్

పెద్దపల్లి, మార్చి 27(మనం ప్రతినిధి): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏఎల్ఐఎంసీవో, హైదరాబాద్ వారు జిల్లాలోని శారీరక దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించుటకు పెద్దపల్లి, మంథని, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాలలో శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్-1వ తేదీన పెద్దపల్లి మార్కెట్ యార్డులో, ఏప్రిల్-3న గోదావరిఖని జిఎం ఆఫీస్ రోడ్డులో గల సింగరేణి పంక్షన్ హాల్‌లో, ఏప్రిల్-4న మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. శిబిరానికి వచ్చే దివ్యాంగులు 80శాతం పైన ఉన్న సదరం సర్టిఫికెట్, నెలకు పదివేలరూపాయల లోపు గల ఆదాయం సర్టిఫికెట్ తీసుకొని రావాలని, మరిన్ని వివరాల కొరకు సెల్‌నంబర్ 9440852495, 9985699702గల నెంబర్లను సంప్రదించాలని జిల్లా సంక్షేమాధికారి ఆప్రకటనలో తెలిపారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాలకిషన్ ప్రసాద్

సుల్తానాబాద్,మార్చి 27 మనం న్యూస్ ః సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలను సోమవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. హోరాహోరీగా జరిగిన ఎన్నికలలో 40మంది న్యాయవాదుల ఓటు హక్కు వినియోగంచుకున్నారు. అధ్యక్ష స్థానానికి బూసారపు బాలకిషన్ ప్రసాద్,పడాల శ్రీరాములు పోటీపడగా బాలకిషణ్ ప్రసాద్ కు 31 ఓట్లతో అధ్యక్షుడుగా విజయం సాధించారు. అలాగే ప్రధాన కార్యదర్శి పదవికి పేగడ శ్యాంసుందర్,జోగుల రమేష్‌లు పోటీ పడగా ఇరువురికి 20 ఓట్లు సమానంగా రావడంతో టాస్ పద్ధతిలో ప్రధాన కార్యదర్శిగా మొదటి ఆరు నెలలు పెగడ శ్యాంసుందర్,మరుసటి ఆరు నెలలు జోగుల రమేష్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యాక్షులుగా దూడం ఆంజనేయులు,సంయుక్త కార్యదర్శిగా ఆవుల శివకృష్ణ,కోశాధికారిగా సామల రాజేంద్రప్రసాద్,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా చీకటి సంతోష్ కుమార్,లైబ్రరీ కార్యదర్శిగా దొడ్డిపల్లి సూర్యనా రాయణ,సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జి.దివాకర్‌రావు,ఎ.లక్ష్మీరాజం,పి లక్ష్మీకాంత్‌రెడ్డి,ఏ.శ్రీనివాసరావురెడ్డి,ఏ సర్వోత్తమ్‌రెడ్డి,ఎం.ఆంజనేయులు, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా డి.సత్యనారాయణ, ఆర్‌నరసయ్య, ఏ.నరసయ్య, బి.భూమయ్య, ఎం.కరుణాకర్,ఎం.శంకరయ్యాలను ఎన్నుకున్నారు. పడాల అంజయ్య, రుద్రారపు నర్సయ్యాలు ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు.




## రాహుల్ గాంధీ పై మోసపూరితపు కుట్ర



సుల్తానాబాద్,మార్చి 27 మనం న్యూస్ ః రాహుల్‌గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దుచేసి మోసపూరితపు కుట్రకు బిజెపి ప్రభుత్వ పాల్పడుతోందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సోమవారం సుల్తానాబాద్ తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ అదేశాల మేరకు పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు,టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ సత్యగ్రహ దీక్షలో పాల్గొన్న వారికి అండగా చింతకుంట విజయరమణారావు వెళ్లి దీక్షా శిబిరంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు నిమ్మరసం తాగిపించి దీక్షను విరమింపజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీల సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్‌కి ఘనంగా సన్మానం



రామగిరి,మార్చి 27 మనం న్యూస్ ః సోమవారం రామగిరి మండలం నాగేపల్లి మండల స్థాయిలో 9 విభాగాల్లో 9 అవార్డ్స్,జిల్లా స్థాయిలో 3 అవార్డ్స్ వచ్చిన సందర్భంగా సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్‌ని రామగిరి మండల ఆర్ఎంపీల సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆర్ఎంపీల భవనానికి సాధ్యమైనందత తొందరగా జడ్పీ చైర్మన్ పుట్ట మధు సహకారంతో భవనం పూర్తిఅ య్యేలా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీల రామగిరి మండల అధ్యక్షులు డాక్టర్ జగన్,ప్రధాన కార్యదర్శి డా.మల్లేష్,కోశాధికారి డా.అనిల్,డా. రమేష్, డా.ప్రవీణ్,డా .అశోక్,సురేష్ బాబు,డాబ్రహ్మం, డా.సుభాష్, డా.శంకర్,డా.ఆనంద్,డా.సాయిబాబా,బిఆర్ఎస్ నాగేపల్లి గ్రామశాఖ అధ్యక్షులు గద్దల శంకర్,ఆలయ కమిటీ చైర్మన్ వేగోలపు శ్రీనివాస్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయతి అవార్డు అందుకున్న సర్పంచ్



వీణవంక–మార్చి27(మనం న్యూస్): మండలంలోని శ్రీరాములపేట గ్రామపంచాయతీ ఉత్తమగ్రామపంచాయతీగా ఎన్నికైన విషయం విధితమే. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆర్.వి కర్ణన్ , రాష్ట్రబిసి సంక్షేమ, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ కొల్లూరి సంధ్యబాపురావు అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ గ్రామానికి ఉత్తమ గ్రామపంచాయతిగా అవార్డురావడం ఎంతో ఆనందంగా ఉందని, ఉపసర్పంచ్ బొబ్బల దామోదర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వీరప్రతాప్, వార్డు సభ్యులు, కో ఆప్షన్‌సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తుల సహకారంతోనే ఈ అవార్డు వచ్చిందని,ఇదే ప్రోత్సాహంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామనిఅన్నారు.

## స్వచ్ఛ సుల్తానాబాద్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్‌గౌడ్



సుల్తానాబాద్,మార్చి 27 మనం న్యూస్ ః స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోజువారీగా తడిచెత్తను,పొడిచెత్తను వేరుచేసి తమ వీధులలోకి వచ్చే స్వచ్ఛ ఆటోలకి ఇవ్వాలని,చెత్తను రోడ్లపై గాని ఖాళీ స్థలంలో గాని పారవేరాదని సుల్తానాబాద్ చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా పలు వార్డులోని ప్రజలు తమ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి తమ వంతుగా కృషి చేస్తామని స్వచ్ఛ సర్వేక్షన్ స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో స్వచ్ఛ సుల్తానాబాద్‌కి సహకరిస్తామని విడివిడిగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలతో పాటు ఆర్పీలు,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రత్నాపూర్ కాపు సంఘం అధ్యక్షుడుగా మెట్టు వెంకటేష్



రామగిరి,మార్చి 27 మనం న్యూస్ ః రామగిరి మండల మున్నూరు కాపు సంఘం ఆడాహక్ సభ్యులు కుడిదిచలం,తోట శంకర్ ఆధ్వర్యంలో రత్నపూర్ గ్రామంలో మున్నూరు కాపు నూతన కమిటిని సోమవారం ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా పీవీరావు,అధ్యక్షులుగా మెట్టు వెంకటేష్,ఉపాధ్యాక్షులు అబ్బ నరేష్,జనరల్ సెక్రటరీ గుమ్మడి ప్రసాద్,సలహాదారుడు బర్ల వెంకన్న,జాయింట్ సెక్రటరీ పానగంటి వీరేశం,గూడెపు మహేందర్,కోశాధికారి మిల్కురి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా బిరుదు భూమయ్య, ఉనుకొండ మధుకర్,పెంచాల అభిలాష్,మెట్టు రవి, అబ్బ తిరుపతి,అబ్బ నరేష్,బైన ఓదెలు,గుడెపు బాపూ, తదితరులు ఎన్నుకోవడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి పోటీలలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థీ ప్రతిభ

### అభినందించిన గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్




పెద్దపల్లి,మార్చి27(మనం ప్రతినిధి): రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీలలో గాయత్రి విద్యానీకేతన్ విద్యార్థీ కొలకాని అక్షయ ప్రతిభ కనబర్చినందుకు గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ప్రశంసా పత్రం అందించి,అభినందించారు. ఫిబ్రవరి 25,26తేదీలలో హన్మకొండలోని జేఎన్ స్టేడియంలో తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీలలో అండర్–14విభాగంలో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో 7వ తరగతి చదువుతున్న కొలకాని అక్షయ ప్రతిభ కనబర్చారు. ఈసందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ప్రశంసా పత్రం ప్రధానం చేసి విద్యార్థీని అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతో పాటు నిత్యం క్రీడా శిక్షణ ఇస్తూ వివిధ క్రీడా పోటీలలో నైపుణ్యం పొందేలా చేస్తున్నామన్నారు. విద్యార్థీనీ, విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలలో రాణిస్తూ గాయత్రి విద్యానికేతన్ పాఠశాలకి గొప్ప పేరు తెస్తున్నారని కొనియాడారు. అనంతరం క్రీడాకారులను అభినందించారు. ఈకార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనిశ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, పి.ఇ.టీలు నవీన్, స్రవంతి పాల్గొన్నారు.

## నిధి ఆప్‌కే నిఖత్ యాప్‌పై అవగాహన సదస్సు



పెద్దపల్లి, మార్చి 27(మనం ప్రతినిధి): ఈపీఎఫ్ ద్వారా యాజ మానులు, ఉద్యోగులు, పింఛన్‌దారుల సమస్యల పరిష్కారానికే నిధి ఆఫ్‌కే నిఖత్ యాఫ్‌ను ఏర్పా టు చేసినట్లు ఈపీఎఫ్‌వో నోడల్ అధికారి ఏనుగు మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎన్ఎ స్ గార్డెన్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపీఎఫ్‌లో కార్మికులకు చెందిన సమస్యలతో పాటు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఆన్‌లైన్‌లో క్లైయిమ్‌లు, సేవలను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి కార్మికుడు తప్పనిసరిగా ఈపీఎఫ్ ఖాతా కలిగి ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కేషవరెడ్డి, బుచ్చిరెడ్డి, రమణారావు, శ్రీధర్, శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.